

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

12 మే 2025 పేజీలు : 08 సోమవారం


## వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళులర్పించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తు పెట్టుకుంటుందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని వీపీఆర్ నివాసంలో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కొద్దిసేపు మౌనం పాటించారు. జోహార్ మురళీ నాయక్, అమర్‌రహే మురళీ నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ముంగర గోపాల్, యాకసిరి వెంటకరమణమ్మ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


## రబీకి 5.24 ఎకరాలకు సాగునీరివ్వడం రికార్డు

### మంత్రి రామనారాయణ రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు సంబంధించి 5.24 లక్షల ఎకరాల (రబీ) రెండో పంటకు నీరు అందించడం ఒక చరిత్ర అని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా రైతాంగానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా సోమశిల ద్వారా రెండో పంటకు సాగునీరు విడుదల చేయడం చరిత్రలో మొదటి సారన్నారు. గతంలో ఏనాడు నాన్ డెల్టాకు నీళ్లు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సహకారం, కృష్ణా జలాలు, పెన్నా పరీవాహక ప్రాంతంలో సమృద్ధి నీరు, సోమశిల, కండలేరులలో మిగులు జలాలు, సక్రమ నీటి నిర్వహణ సామర్థ్యంతో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు నీటి విడుదల సాధ్యమైందన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో అత్యధికంగా 1 లక్షా 80 వేల ఎకరాలకు ఇవ్వడమే జరిగిందని, రెండో పంటకు 5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం ఇదే తొలిసారన్నారు. ఇంత పెద్ద ఎత్తున నీరందించడం పేద, మధ్య తరగతి రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెరిగిన పెన్నా ఆయకట్టు అను సరించి పెన్నా డెల్టాలోని 2 లక్షల ఎకరాలకు 22 టీఎంసీల నీరు, అలాగే నాన్ డెల్టాలోని 4 కాలువలు ద్వారా లక్షా 64 వేల ఎకరాలకు 16 టీఎంసీల నీటిని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీలు నీటిని నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలలోని 36 వేల ఎకరాలకు, అలాగే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు తదితర నియోజకవర్గాలలోని 1 లక్షా 24 వేల ఎకరాలు మొత్తం కలిపి 5 లక్షల 24 వేల ఎకరా లకు రెండో పంటకు సాగునీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుపతి, శ్రీకాళహస్తి వంటి



-మిగతా 2లో

## ప్రతి పార్కును అందంగా తీర్చిదిద్దుతున్నాం

### మంత్రి డా.పొంగూరు నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

స్థానిక బోడిగాడితోట సమీపంలోని అరవపాలెంలో మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం పర్యటించారు. స్థానికుల కోరిక మేరకు అక్కడ ఒక అందమైన పార్కును నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అరవపాలెంలో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసిస్తూ ఉండడంతో, వారి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానిక టీడీపీ నేత వెంక రెడ్డి తెలిపారు. దాదాపు ఎకరా స్థలంలో పెద్ద పార్కును నిర్మించేందుకు మంత్రి నారాయణ

-మిగతా 2లో

## పాక్ టెర్రరిస్టులే దొరికిపోతున్నారు.. కాకాణి మాత్రం చిక్కడం లేదు

‘గోవర్ధన్‌రెడ్డి మోస్ట్ టాలెంటెడ్’
పొగడ్తల వర్షం కురిపించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

2లో

## కూటమి ప్రభుత్వ పాలన కీచక పర్వాన్ని తలపిస్తుంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగిన పర్వతరెడ్డి

కూటమి ప్రభుత్వ పాలన కీచక పర్వాన్ని తలపిస్తుందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సంజీవయ్య మాట్లాడుతూ.. మాజీ మంత్రి విడుదల రజిని, దళిత మహిళ ఎంపీటీసీ కల్పన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. భారతదేశంలో మహిళలకు ఎంతో గౌరవం ఇచ్చి వారిని అన్నింట ముందు ప్రోత్సహిస్తుంటే.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం మహిళల పట్ల కర్కశంగా, అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ నేతల కళ్లల్లో ఆనందం కోసం పోలీసులు ఈవిధంగా వ్యవహరిస్తున్నారని, పోలీస్‌లు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, లోకేష్.. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, వారు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. మహిళ పట్ల తెలుగుదేశం పార్టీ వ్యవహరించిన తీరును వైఎస్ఆర్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ చర్యకు కచ్చితంగా ప్రతి స్పందన ఉంటుందని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. 11 నెలలుగా

-మిగతా 2లో

# పాక్ టెర్రరిస్టులే దొరికిపోతున్నారు.. కాకాణి మాత్రం చిక్కడం లేదు

## 'గోవర్ధన్‌రెడ్డి మోస్ట్ టాలెంటెడ్' పొగడ్తల వర్షం కురిపించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పాకిస్థాన్ టెర్రరిస్టులు చిక్కుతున్నారు.. కాకాణి మాత్రం దొరకడం లేదని, 'గోవర్ధన్‌రెడ్డి మోస్ట్ టాలెంటెడ్' అంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. మనుబోలు మండలం గురువిందపూడి మండలంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కరోనా హౌస్ బహుమతిగా ఇస్తామని ప్రకటించినా.. కాకాణి ఆచూకీ ఎవరూ కనిపెట్టలేకపోతున్నారున్నారు. కాకాణి మోస్ట్ టాలెంటెడ్.. దోపిడీలు, అక్రమాలు చేసి తప్పించుకోవడంలో నెంబర్ 1 అన్నారు. 2016 లో నా కుటుంబానికి విదేశాల్లో రూ.1000 కోట్ల ఆస్తులున్నాయని నకిలీపత్రాలు తయారు చేశాడన్నారు. అప్పట్లో ఆ కేసులోనూ రెండు నెలలు కనిపించకుండా పోయి సుప్రీంకోర్టుకు వెళ్లి కండీషన్ బెయిల్ తెచ్చుకున్నాడన్నారు. ఇప్పుడు కూడా 45 రోజులుగా పరారీలో ఉన్నాడని, ఎక్కడ ఏ కలుగులో నక్కాడో ఎవరూ కనిపెట్టలేకపోతున్నారు. నేరాలు ఘోరాలు చేయడమే కాదు.. తప్పించుకుని పారిపోవడం కూడా తెలిసిన నేర్పరి చమత్కరించారు. కాకాణి గోవర్ధన్ చేసిన పాపాలపై ఒక పుస్తకం రాసినా సరిపోదన్నారు. ల్యాండ్, మైన్, వైన్, శాండ్‌తోపాటు టోల్‌గేట్లనూ వదిలిపెట్టలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల భూములను సైతం కాజేసిన మహానుభావుడని, వావిలేటిపాడులో దళితులు, సర్వేపల్లిలో గిరిజనుల భూములను చెరపట్టాడన్నారు. కాకాణి పుణ్యాన వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని శాఖల్లో కలిపి సుమారు 25 మంది అధికారు లు, ఉద్యోగులు సస్పెండ్ అయ్యారన్నారు. టీడీపీ నాయకులపై దాడి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడమే కాక తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించిన నియంత అన్నారు. ఆనాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన పాపాలకు ప్రస్తుతం ఫలితం అనుభవిస్తున్నాడన్నారు.

# ప్రతి పార్కును అందంగా తీర్చిదిద్దుతున్నాం



*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులకు ఆదేశించారు. చిల్డ్రన్స్ పార్క్ తరహాలో అతి పెద్ద పార్కును అరవపాలెంలో నిర్మించేందుకు మంత్రి నారాయణ నిర్ణయం తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్క్ అరవపాలెం సమీపంలో ఉండే అన్ని డివిజన్ ప్రజలకి అందుబాటులో ఉంటుందని టీడీపీ నేతలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్ తోపాటు టీడీపీ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, లెక్కల వెంకరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలన కీచక పర్వాన్ని తలపిస్తుంది

*(మొదటి పేజీ తరువాయి)*



కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలు గాలికొదిలేసి అవినీతి అక్రమాలే ధ్యేయంగా తెలుగు తమ్ముళ్లు చెల్లరేగిపోతున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతునొక్కేలా వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈనెల 9, 10వ తేదీల్లో జరిగిన వరుస ఘటనలు చూస్తే, ఈ ప్రభుత్వం మహిళలపై చేస్తున్న దుర్మార్గాలు ప్రతి ఒక్కరికి అర్థమవుతుందన్నారు. మాజీ మంత్రి విడుదల రజిని పీఏ అరెస్టులో భాగంగా రజిని పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఒక మాజీ మంత్రిగా బీసీ మహిళ అయిన విడుదల రజినికి తన పీఏను ఎందుకు అరెస్టు చేస్తున్నారని, పోలీసులను అడిగే హక్కు లేదా అని ప్రశ్నించారు. పోలీసులు సమాధానం చెప్పాల్సింది పోయి మాజీ మంత్రి విడుదల రజినిని అవసంమైతే నిన్ను కూడా అరెస్టు చేస్తామంటూ ఏకవచనంతో మాట్లాడుతూ ఆమె పట్ల అత్యంత అగౌరవంగా ప్రవర్తిస్తూ ఆమెపై దాడికి దిగిన విధానం చూస్తుంటే.. ఈ రాష్ట్రంలో ప్రజలకు ప్రధానంగా మహిళలకు రక్షణ ఉందా.. అనే ప్రశ్న ప్రతి ఒక్క మహిళలో కలుగుతుందన్నారు. అలాగే ఈనెల 9వ తేదీ జరిగిన ఘటన గుంటూరు జిల్లా కంతేరు ఎంపీటీసీ దళిత మహిళ కల్పన పట్ల.. స్థానిక సీఐ ప్రవర్తించిన తీరు యావత్ మహిళ లోకాన్నే కించపరిచే విధంగా ఉందన్నారు. ఎంపీటీసీ కల్పన కుమారుడిపై కొంత మంది కూటమి నేతలు దాడి చేస్తే.. దీనిపై కల్పన వారి వద్దకు వెళ్ళి ఇదేంటని ప్రశ్నించినందుకు ఆమెపై కూడా దాడి చేసి గాయపరిచారు. తమ కుమారుడుపై దాడిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుగా నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా కల్పన ఇచ్చిన ఫిర్యాదును పక్కనపెట్టి దాడి చేసిన కూటమి నేతలు ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని.. కల్పనని అర్ధరాత్రి అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. రాత్రి సమయంలో 3:30 నిమిషాలకు పోలీసులు కల్పన ఇంటికి వెళ్లి అరెస్టు చేస్తున్నామని చెప్పగా, రాత్రి సమయంలో కల్పన నైటీలో ఉండగా చీర మార్చుకుంటానని చెప్పినా వినకుండా, పోలీసులు జీపులో ఒక జంతువుని లాక్కొచ్చినట్లు తీసుకువచ్చి ఎక్కించారని, ఇంత దుర్మార్గం ఎక్కడైనా ఉంటుందా.. అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి కల్పన తల్లి మా బిడ్డకు కనీసం చీర కట్టు కునే అవకాశమైనా ఇవ్వండి అని చెప్పినా వినలేద న్నారు. ఇక ఆమె చేసేది లేక ఇంట్లో నుంచి చీర తీసుకొని బయటకు వస్తే పోలీసులు ఆ చీర ఇలా ఇవ్వు మేము జీపులో కడతామని మగ పోలీసులు మాట్లాడటం మహిళ లోకాన్నే అవమానించే విధంగా వారి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత జుపుక్సాకరమన్నారు. ఒక బీసీ మహిళ, దళిత మహిళల పట్ల కూటమి ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఈ రోజు మహిళ లోకం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మాజీ మంత్రి విడుదల రజిని పట్ల, అలాగే కంతేరు ఎంపీటీసీ దళిత మహిళ కల్పన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును వీడియో ప్రింటేషన్ ద్వారా పాత్రికేయులకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి వివరించారు. మహిళలను అవమానించిన ఏ ప్రభుత్వం ఎక్కువకాలం అధికారంలో లేదని, ఎన్నికల్లో ఆ పార్టీకి తీవ్ర పరాభవాన్ని ప్రజలు రుచి చూపించిన విషయం మనమంతా చూశామని, తెలుగు దేశం పార్టీకి కూడా రాబోయే రోజుల్లో అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఒకపక్క భారతదేశంలో ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ముష్కరు లను మట్టు పెడుతుంటే.. భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే మరోపక్క ఆంధ్రప్రదేశ్‌లో మహిళలను అగౌరవపరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపు తప్పిందని ప్రతిపక్ష నేతలు, కార్యకర్తల విషయంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ.. కక్ష్య సాధింపు చర్యలకు దిగతూ.. అధికారి పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో లిక్కర్, గంజాయి, డ్రగ్స్ విపరీతంగా దొరుకుతుండడంతో రాష్ట్రంలో నిమిషానికో హత్య చోటు చేసుకుంటూ సగటు మనిషికి భద్రత కరువైందన్నారు. మహిళల పట్ల ఇలాగే వ్యవహరిస్తే మహిళలే రోడ్డు మీదకు వచ్చి తిరుగుబాటు చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద, కార్పొరేటర్ కామాక్షి దేవి, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ మహేష్ యాదవ్ మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రబీకి 5.24 ఎకరాలకు సాగునీరివ్వడం రికార్డు

*(మొదటి పేజీ తరువాయి)*

పుణ్యక్షేత్రాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కండలేరు జలాశయంలో 10 టీఎంసీల నీటిని ఎక్కువ పరిమాణంలో నిల్వ చేశామని రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

### ఇరిగేషన్ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత

గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిన దశ నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇరిగేషన్ కాలువలపై స్వయంగా పర్యటిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని మంత్రి ఆనం అన్నారు. ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా మొదటి పర్యటనలోనే సోమశిల ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు రిపేర్లను వెంటనే పూర్తి చేయమని ఆదేశించటమే కాకుండా సోమశిల హైలెవెల్ కెనాల్‌కు నిధులు మంజూరు చేశారన్నారు. మెట్ట ప్రాంత రైతాంగానికి ప్రాధాన్యతనిస్తూ సాగునీరు అందించే కార్యక్రమంతో పాటు పరిశ్రమల స్థాపనకు సైతం బాధ్యత తీసుకుంటామని ఇటీవలి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి తెలిపారన్నారు. సామాన్య మధ్యతరగతి రైతాంగం పట్ల నిబద్ధత గల ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా మంగళగిరి, నెల్లూరు నగర పరిధిలోని భగత్‌సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో వాగు పోరంబోకు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఇబ్బంది లేని ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఆమోదించారన్నారు. సోమశిల గేట్లు మార్పిడి, రోప్, గ్రీసింగ్ పనుల టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలో చేపడతామన్నారు.

### 22 మందికి 37.25 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అవకాశం లేని పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 22 మందికి రూ.37,25,213 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఇందులో ఆత్మకూరు మండలంనుండి 6 మంది, మర్రిపాడు 4, ఏఎస్ పేట 1, చేజర్ల 5, ఇతరులు ఇద్దరు ఉన్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 205 పేద కుటుంబాలకు రూ.2,59,28,251 రూపాయల ఆర్థికలబ్ది ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేయడం పేద మధ్య తరగతి వర్గాల ప్రజలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న ఆపేక్షను తెలియజేస్తుందన్నారు.

### భరతమాత ముద్దుబిడ్డ మురళీ నాయక్‌కు ఘన నివాళి

పాకిస్తాన్‌తో జరుగుతున్న వీరోచిత పోరాటంలో అమరుడైన మన రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళినాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి తామందరూ రుణపడి ఉంటామన్నారు. ఘనమైన ప్రజాస్వామ్యంతో పరిఢవిల్లుతున్న మన భారతదేశాన్ని ఎదుర్కొనే శక్తి ఉగ్రవాదమే విధానంగా మనుగడ సాగిస్తున్న పాకిస్థాన్‌కు లేదన్నారు. అమాయక భారతీయ మహిళల సింధూరాన్ని తుడిచేసిన ముష్కర పాకిస్తాన్ కు ఆర్మీ, ఎయిర్ ఫోర్స్‌కు చెందిన మహిళా అధికారుల ఆధ్వర్యంలో మహిళా శక్తిని ఘనంగా చాటుతూ ఆపరేషన్ సింధూర్‌ను నిర్వహిస్తున్నారన్నారు.

### ఈనెల 27 నుండి 29 వరకు కడపలో మహానాడు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్, టిడిపి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి 29 వరకు 3 రోజులపాటు కడప శివార్లలో మహానాడు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో ఆత్మకూరు నియోజవర్గం రాష్ట్రంలో 3వ స్థానంలో, అలాగే శాశ్వత సభ్యత నమోదులో 2వ స్థానంలో కొనసాగుతున్నట్లుగా తెలిపారు. ఇదే విధమైన స్ఫూర్తితో మహానాడు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం నుండి అన్ని స్థాయిల కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాళ్ళూరు గిరి నాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, ఆత్మకూరు, ఏఎస్ పేట, అనంతసాగరం, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలిజ సేన కార్యాలయ ప్రారంభోత్సవం



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** దివంగత నేత వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కోసం పేద ప్రజలందరినీ ఆదుకునేందుకు నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్ స్టాండ్ పూల మార్కెట్ సమీపంలో బలిజ సేన కార్యాలయం ప్రారంభించామని కార్యాలయ నిర్వాహకులు కత్తెర మల్లీ సిరి శ్రీనివాస్ నాగిశెట్టి మురళీకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈ కార్యాలయం ముఖ్యఉద్దేశం. బలిజ కులస్తులలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి అన్ని రకాల చేయూత అందించి వారి కుటుంబంలోని పిల్లలకు అవసరమైన విద్య వైద్యం ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సేన ఏ కులానికి ఏ మతానికి వ్యతిరేకం కాదని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్లు కులాల ఏకీకరణకు పాటుపడుతుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే బలిజ చేయూత ఫౌండేషన్ ద్వారా అనేకమంది బలిజ కుల కుటుంబీకులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని ఇది నిరంతరం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన నిధులు జిల్లాలోని బలిజ కులస్తులందరూ విరాళాలుగా ఇస్తున్నారని వారు తెలిపారు. జిల్లాలోని బలిజ కులస్తులు సంఖ్యాపరంగా గణనీయంగా ఉన్నప్పటికీ రాజకీయ ఆర్థిక పరిస్థితులలో వెనుకబడి ఉన్నారని, వారందరినీ ఒకచోట చేర్చి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి ముందుకు తీసుకు వెళ్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ చిత్ర పటాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరానికి చెందిన న్యాయవాదులు డాక్టర్లు కౌన్సిలర్లు మహిళా కార్యకర్తలు రాజకీయ ప్రముఖులు విద్యావేత్తలు యువ నాయకులు పాల్గొన్నారు.

# మురళి నాయక్‌కి ఘన నివాళులర్పించిన బొబ్బేపల్లి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అధ్యక్షతన తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయితీ పరిధిలోని రవీంద్ర పాలెంలోని గిరిజన కాలనీలో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన సత్యసాయి జిల్లా గోరంట్లకు చెందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్‌కి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఉగ్రదాడిని తిప్పి కొట్టే విధంగా భారతీయ సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని అణిచివేయడం కోసం ఉగ్రస్తావరాలపై దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. వారి కుటుంబానికి భగవంతుడు మంచి ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో వెనకడుగు వేయకుండా ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యాలకు అన్ని విధాల ప్రోత్సాహాన్నిస్తూ ముందుకు నడిపించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా స్కూల్‌కి వెళ్లే గిరిజన పిల్లలకి చెప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, స్థానిక గ్రామ నాయకులు శ్రావణ్, మల్లికార్జున్, మురళి, తేజ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన : ఆర్‌పీఐ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జర్నలిస్టులను అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని వ్యతిరేకిస్తూ విఆర్సి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్‌పీఐ పార్టీ నాయకులు చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఆదివారం వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా కావలికి చెందిన విలేకరులను అరెస్టు చేసి జైలు పాలు చేయడం ప్రజల గొంతును నొక్కేయడమేనని అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని జర్నలిస్టుల మీద దాడులు చేయడం, అక్రమ కేసులు పెట్టడం ఆనవాయితీగా మారిపోయిందన్నారు. జర్నలిస్టులు ఏ రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉండకూడదని ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఆ పార్టీ ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజా ప్రభుత్వ ధనాన్ని సహజ వనరులను దోచుకోవడాన్ని ఎక్కడికక్కడ ఎండ కడుతూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వ అధికారులకు తెలియజేసే విధంగా ఉండాలన్నారు. జర్నలిస్టులు ఎక్కడ ఏమి సంఘటనలు జరిగిన వాళ్ళ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఆ ప్రాంతానికి చేరుకుని అక్కడ వాస్తవాలు తెలుసుకుంటారే తప్ప ఆ సంఘటనలకు వారికి ఏం సంబంధం ఉంటుందని ఆయన ప్రశ్నించారు. కావలికి చెందిన విలేకరుల అరెస్టు ముమ్మాటికి రాజకీయ కక్షే నని తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జిల్లాలో ఎక్కడ కక్ష సాధింపులకు పాల్పడిన అక్కడ ఆర్‌పీఐ పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు, నిరసనలు తెలుపుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరికొండ సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు దుంపల సుబ్బారావు, బత్తల మధుసూదన్, జిల్లా కార్యదర్శి వజ్జా సుధాకర్, దాసరి దుర్గాప్రసాద్, హరి, నిమ్మల సుబ్బయ్య, కంచి అశోక్, అచిత్, రాజా, యూత్ జిల్లా అధ్యక్షులు ముసలి జయరాజ్, ప్రశాంత్, ఎస్.కె బాబు, మీడియా ఇన్‌చార్జ్ బెల్లంకొండ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## 13న బుచ్చిరెడ్డిపాలెంలో మెగా జాబ్ మేళా

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో ఈనెల13 వ తేదీన బుచ్చిరెడ్డి పాలెం నందు మెగాజాబ్ మేళ నిర్వహించ బడును అని బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీవో శ్రీహరి ఓ ప్రకటనలో తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాలెం, అంబేద్కర్ విగ్రహం సమీపంలోని సిద్ధార్థ జూనియర్ కాలేజీ నందు ఈ నెల 13వ తేదీన జరుగబోవు ఈజాబ్ మేళ నందు 21 ప్రముఖ కంపెనీలు పాల్గొను చున్నవి, అందులో 1400 ఉద్యోగాలు భర్తీ చేయటం జరుగుతుందని తెలియచేశారు. కోవూరు నియోజకవర్గంలోని పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, బిటెక్, ఫార్మసీ చదివిన నిరుద్యోగ యువతి యువకులు పాల్గొని ఉద్యోగాలు పొందవలసినదిగా కొరటం జరిగిందిఅని తెలిపారు. ఇంటర్వ్యూలో పాల్గొన దలచిన వారు వారియొక్క విద్యార్హతల పత్రాలు, రెస్యూమ్, నైపున్యాలను పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావలసిందిగా కోరడమైందని ఎంపీడీవో పేర్కొన్నారు.

## భక్తులారా.. తిని వెళ్లండి..

- పెంచలకోన మార్గంలో వెళ్లే భక్తులకు అన్నదానం
- స్వామి జయంతిని పురస్కరించకుని రాపూరు, వెలుగొను యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** పెంచలకోన బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ప్రీతి పాత్రమైన రోజు నృసింహ జయంతి సందర్భంగా శ్రీ పెనుశీల లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు.దింతో దారిపొడవునా పలువురు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కొందరు అన్నదానం చేస్తుండగా మరికొందరు తాగునీరు, మజ్జిగ అందిస్తున్నారు. రాపూరు-పెంచలకోన జాతీయ రహదారి ఎర్రచెరువు వద్ద ఉన్న మామిడి చెట్టు కింద రాపూరు మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బస్సులు, ఇతర వాహనాలు నిలిపి మరీ భక్తులకు పెరుగు అన్నం, సాంబారు అన్నం అందజేస్తున్నారు. వెలుగోను క్రాస్ రోడ్లో యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు.

## తోహిద్ సంసారణార్థం రక్తదాన శిభిరం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుడి షేక్ తోహిద్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆయన స్నేహితులు రక్తదాన శిబిరం, అన్నదానాన్ని నిర్వహించారు. ఆత్మకూరులో కొండారెడ్డి హాస్పిటల్‌లో రక్తదాన శిభిరం నిర్వహించి 50మంది 50యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. గత సంవత్సరం ఏప్రిల్ 23న కడప జిల్లాలో తోహిద్ ద్విచక్ర వాహనంలో వివాహానికి వెళ్లి వస్తుండగా డిసిపల్లి వద్ద తెల్లవారుజామున ట్రాక్టర్ ఢీకొని తీవ్ర గాయాలతో ఆత్మకూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆత్మకూరు 3 వార్డ్ కౌన్సిలర్ గౌస్ బాషాకు ఒకే ఒక కుమారుడు రోహిత్ మృతి వారి కుటుంబంలో విషాదాన్ని నింపింది. అతని పుట్టినరోజును తోహిద్ మిత్రులు అతని పేరు మీద రక్తదాన శిబిరం నిర్వహించి ఆత్మకూరు బిఎస్ఆర్ సెంటర్ నందు సుమారు 250 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోహిద్ అతని మంచితనాన్ని అతని స్నేహితులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ సాధిక్ హుస్సేన్, ఛంద్రా వెంకట సుబ్బానాయుడు, మీరమొహిద్దీన్, అరుణ మెడికల్స్ నిర్వాకులు గుండవరపు హరిప్రసాద్ రెడ్డి, తోహిద్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

**నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి**




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రతిభ కలిగిన విద్యార్థులను కటారి తిరుపాల్ స్మారక ప్రోత్సాహక నగదు బహుమతులతో ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని నారాయణ గ్రూప్స్ జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ఐఎంఏ హాల్లో నెల్లూరు కార్పొరేషన్ స్కూల్స్, జిల్లా పరిషత్ స్కూల్స్‌లో ఆదివారం అత్యుత్తమ మార్కులు సాధించిన 100 మంది విద్యార్థులకు 5000 నగదు పురస్కారంతో పాటు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. జడ్పీ మున్సిపల్ స్కూల్స్‌లో చదువుతూ 596 మార్కులు సాధించడం గొప్ప విజయమన్నారు. గత 20 సంవత్సరాలుగా కటారి తిరుపాలు స్మారక నగదు పురస్కారాలు అందజేయటం ఎంతో అభినందనీయమని తెలియజేశారు. ప్రభుత్వ స్కూల్లో చదివిన విద్యార్థులు మరింత ఉన్నతంగా రాణించి ఐఏఎస్, ఐపీఎస్ లతో పాటు ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సుమారు వందమందికి నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ నందన్, డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు డాక్టర్ సుజాతమ్మ మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు మాదాల వెంకటకృష్ణ మాదాల వెంకట రాజేష్, కమతం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఒంటికి మంచిదేగా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** యోగా శరీర ఆరోగ్యానికి మంచిదిగా ఉంటుందని ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తెలిపారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో 11వ రోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మానవుడు అనేక రకాల భావావేశాలకు ఒత్తిడిలకు పనుల తొందరలోనే ఉత్తరికి గురవుతున్నారని తెలిపారు. శారీరకంగా మానసికంగా అనేక రోగాల బారిన పడి బాధలు పడుతున్నారు అన్నారు. ఈ బాధల నుండి బయటపడడానికి యోగాసనాలు ధ్యానం నిరపాయకరమైన సులభ సాధనాలను సంప్రదాయాలు ఆధునిక వైద్యులు కూడా చెబుతున్నారు. యోగంఅనగా కలయిక కలుపుతానే అర్థం శరీరాన్ని మనసును ఆత్మను కలపడం దీని ప్రత్యేకత మనిషి తన అంతరంగిక శరీర భాగాల కార్యకలాపాలను బాహ్య శరీరక క్రియ కళాభాలను మనసంతానం చేసుకుని గజిబిజి లేకుండా సుఖ జీవనం గడపగలుగుతాడని తెలిపారు. యోగాసనాలకు స్త్రీ పురుష భేదం లేకుండా జాతి కుల మత భాషా వర్ణం మొదలైన తేడాలు లేకుండా ఎవరైనా చేయవచ్చునన్నారు. ఆసనాలు వేయడం అని ధ్యానం చేయడం అని ఈ రెండింటిని చాలామంది భావిస్తుంటారు. యోగం అనేది ఈ రెండే కాక ఎనిమిది అంశాలు కలిగి అష్టాంగ మార్గంతో ఉంటాయన్నారు. యోగాలో 8 అంశాలు ఉంటాయని అవి యమా నియమా ఆసనా ప్రాణాయామా ప్రత్యా ఆహారం ధారణ ధ్యానం సమాధి అనే రకాలుగా ఉంటాయన్నారు. ఇదే ఆత్మ పరమాత్మక సంయోగం ఇందువల్ల బాధ ఆనందం అతిశయం దుఃఖం మంచి చెడువంటి కష్టం కలిగించే భావాలు పోయి ప్రశాంతి ఆనందం ప్రాప్తిస్తాయని తెలిపారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వింజమూరు పట్టణానికి చెందిన నంద మూరి బాలయ్య మండల అభిమాన సంఘ అధ్యక్షులు షేక్ షరీఫ్ చంద్ర పడియా గ్రామానికి చెందిన దొరస్వామి నాయుడు నెల్లూరులోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ వర్గ ప్రజలకు ఎరుగైన సేవలు అందించాలని కోరుకున్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

## అజీజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిలారి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌కు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్ర హ్మణ్యం నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సుబ్రహ్మణ్యం నాయుడు అజీజ్‌ను కలిసి శాలువా, పుష్పగుచ్ఛంలతో సన్మానించి తనకు సోదర సమానులు, ఆత్మీయులు పెద్దలు అబ్దుల్ అజీజ్ అని ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు, అల్లా వారికి ఆయుః ఆరోగ్యాలను ప్రసాదించాలని, ఆయన నిండునూరేళ్లు సుఖసంతోషాలతో విలశిల్లాలని కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు.

## అజీజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు : సుధాకర్ గౌడ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సౌత్ మోపూర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నం సుధాకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూర్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడే సాంస్కృతిక ఉత్సవాలు

- ఎస్‌వీజీఎస్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగిన క్రికెట్ పోటీలు
- నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన కమిషనర్
- ఉత్సాహంగా పాల్గొన్న కార్పొరేషన్ ఉద్యోగులు
- క్రికెట్ ఆడిన నగర కమిషనర్ వైఓ నందన్
- బౌలింగ్ చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జానీ భాష
- సిబ్బందిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, ఐక్యత పెంపొందించేందుకు క్రీడలు బాగా ఉపయోగపడతాయి : నగర కమీషనర్ నందన్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నెల్లూరు సిటీ పరిధిలోని స్థానిక ఎస్వీజిఎస్ కాలేజ్ గ్రౌండ్స్‌లో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి క్రికెట్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు నగర కమిషనర్ వైఓ నందన్ ఆటల పోటీలను ప్రారంభించారు. బ్యాట్ చేతబట్టి క్రికెట్ సిబ్బందితో కలిసి మమేకమై క్రికెట్ ఆడారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జానీ భాష బౌలింగ్ చేశారు. ఆ సన్నివేశంతో సిబ్బంది ఎంతో సంతోషంగా ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. క్రీడల వల్ల ప్రతి ఒక్కరిలో దాగివున్న నైపుణ్యం బయటకు వస్తాయని అన్నారు. ఐక్యత, స్నేహభావం పెంపొందేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. నిరంతరం నెల్లూరు నగర ప్రజలకు సేవలు అందించే సిబ్బంది ఆరోగ్యకరంగా, అన్ని విధాలుగా నటిష్టంగా ఉండాలని కోరారు. మున్సిపల్ సిబ్బందికి పోటీలు నిర్వహిస్తున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ సిబ్బందికి ఆటల పోటీలును క్రమం తప్పకుండా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వర్షాకాలం ఎండాకాలం చలికాలం అని తేడా లేకుండా అన్ని సమయాలలో నగర ప్రజలకి సేవలు అందించడంలో సిబ్బంది ముందున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే న నెల్లూరు నగరపాలక సంస్థను ముందంజలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు నెల్లూరు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జానీ బాషా మాట్లాడారు. అనంతరం ఉద్యోగులు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, నగర నాయకులు పి.సూర్యనారాయణ, ఆవుల పెంచలయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.అశోక్ మట్టిపాటి శ్రీనివాసులు, జై.కుమార్, మనోజ్, రాంబాబు, ఏడుకొండలు, కామాక్షమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ సలోమి సురేంద్ర, మ్యాచ్ ఎంపైర్లుగా సిద్ధార్థ, అజిత్ గౌతం అఖిల్ గణేష్‌లు తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ ప్రమాణాలతో నారాయణ సీబీఎస్ఈ స్కూల్ ప్రారంభం

## నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన వేమిరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఐదవ డివిజన్ పరిధిలో నారాయణ సీబీఎస్ఈ పాఠశాలను ఆదివారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మైపాడు రోడ్, ప్రశాంతి నగర్‌లో నూతన భవనంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. అత్యున్నత స్థాయి నాణ్యత ప్రమాణాలతో సువిశాలమైన ప్రాంగణంలో నారాయణ విద్యాసంస్థల నూతన సీబీఎస్ఈ బ్రాంచ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సగటు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అధునాతన వసతులతో నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఈ ప్రాంతంలో నారాయణ నూతన శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నర్సరీ నుండి 9వ తరగతి వరకు మెడికల్, ఈ చాంప్, ఐఐటి, ఒలంపియాడ్ సిలబస్‌తో కూడిన వివిధ రకాల ఫౌండేషన్ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపక బృందం ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో మంచి ఫలితాలు సాధించడమే లక్ష్యంగా నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ క్రీడా పోటీల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. జూన్ 12వ తారీకు నుండి తరగతులు ప్రారంభమవుతాయని ఇప్పటికే అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఈ సదవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వీబీఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు అకాడమిక్ డీన్లు, ప్రిన్సిపాల్, ఆర్ఐ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం నాయకుల ఆధ్వర్యంలో గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ చాముండేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత సైనికులు, ప్రజల క్షేమంగా ఉండాలని గంగపట్నం చాముండేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానంలో ఎన్‌డీఏ కూటమి నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, వెంకటరమణారెడ్డి, బొద్దుకూరు సుధాకర్, పెనుబల్లి కృష్ణచైతన్య, అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ భద్రత, సైనికుల క్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ రక్షణలో భారత సైనికుల ధైర్య సాహసాలు ప్రజలందరికీ గర్వకారణమని, దేశభద్రతకోసం ప్రతినిత్యం పాటుపడే జవాన్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎల్ రావు, సుధాకర్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్‌రెడ్డి, మొగలయ్య, శ్రీనివాసులు, వెంకట్రావు, రాంబాబు, చంద్ర, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూసారాన్ని పెంచే అజోల్లా సాగు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అజోల్లా తక్కువ లోతు ఉన్ననీ మంచినీటిలో పెరిగి చిన్నపాటి తెలియాలి. మొక్క జీవన ఎరువుగాను పశుగ్రాసం గాను ఉపయోగిస్తారు. నీలి ఆకు నీలి ఆకుపచ్చ నాచు సహజీవనం చేస్తుంది. నీలి ఆకుపచ్చ నాచు గాలిలో ఉండే నత్రజని భూమిలో స్థిరీకరిస్తుంది. ఇది వరిలో ఉపయోగపడే జీవన ఎరువు.

**వరి నేలలో అజోల్ల వాడే విధానం :** వరి నాట్లు వేసిన వారం తరువాత ఒక వారానికి సుమారు 200 కిలోల అజోల్ల పొలంలో వెదజల్లాలి. 15 20 రోజులు పెరిగిన తర్వాత పొలంలో నీటిని తీసివేసి మూడు నాలుగు రోజుల తర్వాత అజోల్ల దానంతట అదే కుళ్ళిపోయి నత్రజని, ఇతర పోషకాలను మొక్కలకు అందిస్తుంది. అవకాశం ఉన్న రైతులు అజోలాన్ పచ్చిరొట్టగా పెంచి పొలంలో దమ్ము చేయడం వలన మంచి ఫలితాలు ఉంటాయి.

**పశువులకు మేతగా వాడే విధానం :** 200 గ్రాముల అజోలోను మంచినీటి తొట్టిలో రెండు /1.0/1.5 పొడవు వెడల్పు లోతు పెంచుకోవాలి. 15 నుండి 20 రోజులకు అజోల్లా బాగా పెరుగుతుంది. పెరిగిన దానిలో 25శాతం తీసి వస్తువుల దానాలు కలిపి పశువులకు తినిపించడం వలన పోషకాలు అంది పాల ఉత్పత్తి పెరుగుతుంది. అజోలను ఆవులు గేదెలు మేకలు, కోళ్లకు దానాలో కలిపి ఇచ్చినట్లయితే మంచి ఫలితం ఉంటుంది.

**అజోల్ల వలన కలిగే లాభాలు :** ఒక హెక్టార్కు 20 నుండి 40 కిలోల నత్రజని భూమిలో స్థిరీకరిస్తుంది. భూమిలో సారవంతాన్ని పెంచి రసాయన ఎరువుల వాడకం తగ్గించి పంట దిగుబడులను సుస్థిర పరుస్తుంది. దీనివల్ల భూమిలో సేంద్రీయ ఎరువు, నత్రజని పెరిగి భూమి సారవంతం అవుతుంది. సేంద్రీయ పదార్థం వలన హ్యూమస్ శాతం పెరిగి నేలలో తేమ నిల్వ చేసుకొని సామర్థ్యం పెరుగుతుంది. నెలలో గాలి ప్రసన్న పారుదల మెరుగుపడుతుంది. సేంద్రియ పదార్థం వంటి రేణువులకు అంటుకోవడం వలన మట్టి వదులుగా పొడిగా తయారవుతుంది. అజోల్ల వరి పొలంలో పెంచడం వలన చాపల పరుచుకొని కలుపు మొక్కలను పెరగనివ్వదు.



దీనివలన కలుపు తీయడానికి పట్టే కూలీల ఖర్చు తగ్గుతుంది.

**లభ్యమయ్యే పోషకాలు :** ప్రోటీన్స్ 23 నుండి 25శాతం కొవ్వు పదార్థాలు 6.5 నుండి 7శాతం అమినో ఆమ్లాలు, ఏడు నుండి ఎనిమిది శాతం ఖనిజాలు 10 నుండి 15శాతం పీచు పదార్థం 12 నుండి 13శాతం ఇనుము 1000 నుండి 8600 పీపీఎం రాగి మూడు నుండి 210 పీపీఎం విటమిన్ ఏ 300 నుండి 600 పీపీఎం ఉంటాయి.

**తీసుకోవలసిన జాగ్రత్తలు :** అజోల్లను నీటి కుంట నుండి తీసిన తర్వాత పేడ వాసన రాకుండా బాగా కడగాలి ప్రతి 60 రోజులకు ఒకసారి కుంటలో నుండి మట్టి తీసివేసి పది నుండి 15 కిలోల తాజా మట్టిని కలపాలి ఈ విధంగా చేయడం వల్ల నత్రజని స్థాయి పెరగకుండా ఉండి పోషకాలు అందుతాయి. ఆరు నెలలకు ఒకసారి కుంటలో పాత అజోలాను తీసివేసి కొత్త అజోలాన్ వాడుకోవాలి కుంటలో పేరుకుపోయిన మట్టిని తీసివేసి తిరిగి ఆవు పేడ పోషకాలు కలిగిన మట్టిని తాజాగా తయారు చేసుకోవాలి. ఇలా చేయడం వలన రోగాలు క్రిములు కీటకాల సమస్యలు ఉండవు, అజోల్ల పెరుగుదల బాగుంటుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా పొదలకూరు పట్టణంలోని పంచాయతీ బస్టాండ్లో చొప్ప వెంకటేశ్వర్లు, కసిట్టి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నరసింహ స్వామి జయంతి సందర్భంగా గత మూడు సంవత్సరాలుగా పంచాయతీ బస్టాండ్లో పెంచలకోన బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకాటి శ్రీనివాసులురెడ్డి, దామోదర్ రావు, తుమ్మల శ్రీనివాసులు కిష్టయ్య నాయుడు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి హానికరం

▶ లోక్ అదాలత్ మాల కొండారెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదకరమని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. సమాజంలో యువత నల్ల మందు గంజాయి బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలను సేవించడం వలన యువత నిర్వీర్యం అవుతుందని ఆవేద వ్యక్తం చేశారు. వివేకానందుని బోధనల ప్రకారం ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన ఆరోగ్యవంతమైన యువత ఈ సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన పెంచాలని పౌరుసమాజాన్ని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## జలదంకిలో బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భారత సైనికులకు మనోధైర్యం కల్పించాలని జలదంకి మండలం బీజేపీ అధ్యక్షులు ముడి కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో జలదంకిలోని పోలేరమ్మ గుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ముడి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. పహాల్గంలో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత సైనికుల ప్రజల సంక్షేమ ఉండాలని జలదంకి లోని పోలేరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందిని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ నాయకులు చల్లా హనుమారెడ్డి, కమతం బాలకోటయ్య యాదవ్, మాతిన వెంకట్రావు, చీదర్ల మల్లికార్జున, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ : మోర్ల సుప్రజ మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు కంటి చూపు ప్రసాదించే పుణ్య కార్యంలో భాగస్వాములైన విజేత కంటి వైద్యశాల నిర్వాహకులను ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అభినందించారు. పట్టణంలోని ఎస్ఎస్ కల్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజేత కంటి వైద్యశాల వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు ఛైర్ పర్సన్‌ని ఘనంగా సన్మానించారు. పేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందిస్తూ మానవ సేవే మాధవ సేవ అని చాటి చెబుతున్నారని ఉచిత వైద్య సేవా శిబిర నిర్వాహ కులైన లయన్స్‌క్లబ్, విజేత కంటి వైద్యశాల వారిని ప్రశంసించారు. లయన్స్ క్లబ్ వారి సేవా కార్యక్రమాలకు నగర పంచాయతి తరుపున సంపూర్ణ సహాయ సహకారలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుట్ట లక్ష్మి కాంత మ్మ, డాక్టర్ హజరత్‌బాబు, లయన్స్ క్లబ్‌కు చెందిన పత్తిపాటి మస్తాన్‌బాబు, తిరివీధి సుబ్రహ్మణ్యం, సరాబు వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం.. నెల 20వ తేదీలోగా నమోదు చేయండి

## అర్హులైన రైతులకు రూ.20వేలు ఆర్థిక సాయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు రూ. 20వేలు ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందని వింజమూరు మండల వ్యవసాయ అధికారి శివ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే పీఎం కిసాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ. 6వేలను మూడు విడతల్లో జమ చేసింది. మిగిలిన రూ. 14వేలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం కూడా మూడు విడతల్లో చెల్లించనుంది. ఖరీఫ్ సీజన్‌కు ముందే ఈ మొత్తం రైతులకు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు.

**పథకం వర్తించని వారు :** ఈ పథకం కింద ప్రజా ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించే వారు అర్హులుగా పరిగణించారు.

**పరిశీలన ప్రక్రియ :** జిల్లా స్థాయిలో వెబ్‌ల్యాండ్ వివరాలు పరిశీలించిన తర్వాత వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. ఆధార్ ఆధారంగా అనర్హులను గుర్తించి తొలగించి, తుది జాబితాను రైతుసేవా కేంద్రాలకు పంపిస్తారు. ఎంపిక ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారుల లాగిన్లకు వెబ్ ల్యాండ్ డేటాను అందజేసారు. అందులో రైతు పేరు, భూమి వివరాలు, సర్వే నెంబర్లు వంటి సమాచారాన్ని సమీక్షించనున్నారు. తప్పులుంటే సరిచేసి, అనర్హులను జాబితా నుండి తొలగిస్తారు.

**ఈనెల 20వ తేదీలోగా నమోదు తప్పనిసరి :** అర్హులైన రైతులు తమ వివరాలను నిక్షిప్తంగా రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలి. ఖరీఫ్ పెట్టుబడి సహాయాన్ని అందుకునేందుకు, ఈనెల 20లోగా నమోదు చేసుకోవాలని వింజమూరు వ్యవసాయాధికారి శివ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

**ముఖ్య సూచన :** ఈ పథకం ద్వారా అర్హత గల రైతులకు నేరుగా ఆర్థిక లబ్ధి లభించనుంది. కావున ఎవరి పేరు తుది జాబితాలో ఉంటుందో చూసుకుని, సంబంధిత సేవా కేంద్రాల్లో వెంటనే నమోదు చేయాలనీ ఆయన కోరారు.

# డ్రోన్ నిఘా నీడలో..



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సూచనల మేరకు, సంబంధిత డీస్పీ ఆధ్వర్యంలో ఆయా సీఐ, ఎస్ఐల సమక్షంలో డ్రోన్‌తో నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాల్లో ఆదివారం క్షుణ్ణంగా పరిశీలించి, పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా ఓపెన్ డ్రింకింగ్ పై ఉక్కుపాదం మోపుతూ కేసులు నమోదు చేశారు. గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జరిచేశారు. ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నేర నియంతరనే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచుతున్నారు. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పోలీసులు పరివేక్షిస్తున్నారు. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను ముందుగా గుర్తించి, పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ తీరాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేశారు. ఎవరైన చట్ట వ్యతిరేక, క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి సేవించడం, అమ్మడం, రవాణా చేసే వారు పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు పేర్కొన్నారు. జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు వినూత్న చర్యలు తీసుకుంటున్న నెల్లూరు పోలీసులు. ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కి చెప్పాలని కోరారు.

## ఉపాధిహామీ పనుల్లో కూలీలకు మజ్జిగ పంపిణీ ఎక్కడ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అధికారులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయడం లేదని జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి ఎం.రమేష్ ఆరోపించారు. ఆదివారం సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కృష్ణపట్నం పోర్ట్‌లో కంటైనర్ టెర్మినల్ విభాగాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన అధికార పార్టీకి సూచించారు. వాణిజ్య వ్యాపార కార్యకలాపాలు లేకపోవడం వల్ల కార్మికులు నష్టం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్నటువంటి ప్యాకేజీని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని జిల్లా కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏపీ జెన్కో ప్రాజెక్టులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను మ్యాన్ పవర్ కార్మికులగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు అంకయ్య, శ్రీనివాసులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురాంతక స్వామి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం మండలం వవ్వేరు గ్రామంలో వైభవంగా నిర్వహించిన త్రిపురాంతక స్వామి వారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో అర్చకులు ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలకరించిన శివ పార్వతుల దర్శనం చేసుకున్న అనంతరం ఆమె ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.కన్నుల పండుగగా జరిగిన శివ పార్వతుల కల్యాణాన్ని కనులారా వీక్షించారు. త్రిపురాంతక స్వామి ఆశీస్సులతో వవ్వేరు గ్రామంలో పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కోటంరెడ్డి లలితమ్మ, టీడీపీ నాయకులు శివయ్య నాయుడు, జొన్నలగడ్డ శివప్రసాద్, వరలక్ష్మి, కంచెర్ల మురళి చౌదరి, చప్పిడి రాజమ్మ, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు జ్ఞానీ జైల్ సింగ్ మెమోరియల్ నేషనల్ అవార్డు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జ్యోతిష శాస్త్రంలో నిష్ణాతులుగా పేరు గడించిన ప్రముఖ జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ ప్రధానమైన అవార్డును పొందారు. ఆదివారం విజయవాడ కేంద్రంగా వచ్చిన పిలుపుమేరకు ఆయన తుమ్మలపల్లికళాక్షేత్రం నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని జ్ఞానీ జైల్ సింగ్ (మాజీ రాష్ట్రపతి) మెమోరియల్ నేషనల్ అవార్డు- 2025 తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఐదవ వార్షికోత్సవసందర్భంగా వారిచే అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు షరీఫ్, హైకోర్టు న్యాయవాది వేణుగోపాల్, ఏపీ సంపాదకుల సంఘం అధ్యక్షులు ప్రసాద్ రావు, ఏపీ జేయు కన్వీనర్ గాదం శెట్టి శేఖర్ బాబు హాజరయ్యారు. పహల్గామ్ మృతులకు, యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు సంతాపం తెలియజేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పోటీ పరీక్షల అవగాహన సదస్సు

### నేడు శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం – ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, అపోలో హాస్పిటల్స్ ఎదురుగా, నెల్లూరులో పోటీ పరీక్షల నిపుణులు మాజీ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు సారధ్యంలో డీఎస్సీ అవగాహన సదస్సు జరుగుతుంది. డీఎస్సీకి హాజరయ్యే అభ్యర్థులు ఈ అవగాహన సదస్సుకి హాజరవ్వాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ సదస్సులో పోటీ పరీక్షల నిపుణులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు నిష్ణాతులైన ఉపాధ్యాయులు స్ఫూర్తి వెంకటేశ్వర్లు, ఆర్‌టి. నాయుడు, డాక్టర్ సి.హెచ్. మారుతి కేశవ కుమార్ జివిఎల్ రత్నశేఖర్, వెంకట రావు, సీఎస్. మధు, పాఠాలు బోధిస్తారు. హాజరైన అభ్యర్థులకు విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వబడుతుందని, డీఎస్సీ పరీక్షలకు సమాయత్తమవుతున్న విద్యార్థులందరూ ఈ అవకాశం ఉపయోగించుకోవాలని నిర్వహణ కమిటీ డా. శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహణ కమిటీ పేర్కొంది.

# ఆనం సారధ్యంలో వైసీపీ డివిజన్ల కమిటీ ఆత్మీయ సమావేశాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 26వ డివిజన్, 27వ డివిజన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం, చింతరెడ్డిపాళెంలోని ఆనం విజయకుమార్ రెడ్డి నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 26వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా సురేంద్ర బాబు (బాబురావు)ని నియమించారు. అదేవిధంగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా సి.హెచ్ మస్తాన్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చాలా పటిష్టమైన నిర్మాణాంతక కమిటీలు ప్రతి డివిజన్‌లో ఏర్పాటు చేసుకుని తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు ప్రతి కార్యకర్త పని చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి నాయకుడు,ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రతి డివిజన్ కమిటీల్లో నిజంగా కష్టపడి వైసీపీ అంటే అభిమానం ఉండే నిజమైన వైసిపి నాయకులుని కార్యకర్తలని కమీటీలో పదవులు వేయాలని డివిజన్ ప్రెసిడెంట్స్‌కి తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారం లేకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పార్టీ కోసం నిలబడి ఎన్నో కష్ట నష్టాలు ఓర్చుకుని ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని ఆరోగ్యం పరంగా ఎన్నో ఇబ్బందులు పడి కూడా ఈ కష్ట కాలంలో పార్టీకి సేవ చేస్తూ పార్టీ బలోపేతం కి కృషి చేస్తున్న ప్రతి నాయకుడని ప్రతి కార్యకర్త ని నా సొంత కుటుంబీకులుగా గుర్తించి వారి కోసం వారి సమస్యలు కోసం యందాక అయినా ఎవ్వరితోనైనా ఎదుర్కొని మీకు అండగా నిలబడటానికి నేను సిద్ధంగా ఉంటానని ఆనం విజయకుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మి సునంద, నెల్లూరు రూరల్ నియోజకవర్గ, ఎంప్లాయస్, పెన్షనర్స్ విభాగ అధ్యక్షుడు కనకట్ల మోహన్ రావు ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మేధావి విభాగ అధ్యక్షుడు చంద్రమౌళి, వాణిజ్య విభాగ అధ్యక్షుడు సతీష్, పబ్లిక్ సిటీ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు పెంచలయ్య, అల్లంపాటి శ్రీధర్ రెడ్డి, రాజు, రమణారెడ్డి 26వ డివిజన్, 27వ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బిజింపల్లి జిల్లా ఉన్నత పాఠశాల నందు 2004-05 విద్యా సంవత్సరం నందు 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థుల 20 వసంతాల వార్షికోత్సవ సమ్మేళన కార్యక్రమం జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ భాష అధ్యక్షతన ఆదివారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారులు షేక్ మస్తాన్ వలి, తోట శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ చిన్ననాటి ఉపాధ్యాయులను, క్లాస్ మెట్స్‌ను గుర్తించుకుని అందరిని ఆహ్వానించి ఉపాధ్యాయులను సన్మానించడం అనేది చాలా గొప్ప విషయమని, ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల తోడ్పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2004-05 విద్యా సంవత్సరంలో పనిచేయుచున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు, మాజీ ప్రధానోపాధ్యాయులు జి.ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోనకి వెళ్తూ.. రోడ్డు ప్రమాదం

- ఇరవై మందికి గాయాలు
- నలుగురికి తీవ్ర గాయాలు మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలింపు
- మిగిలిన వారికి రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు





**రాపూరు, మేజర్‌న్యూస్ :** పెంచల కోన బ్రహ్మోత్సవాలకు వెళ్తూ గోనుపల్లి సమీపంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. కడప జిల్లా పుల్లంపేటకి చెందిన స్వామి భక్తులు పెంచలకోనకు టాటా ఏస్ వాహనంలో ఇరవై ఐదు మంది బయలు దేరారు. ఇంకో పది నిమిషాల్లో కోనకు చేరుకొంటారు. సరిగ్గా అదే సమయంలో గోను పల్లి నుంచి రాపూరు వైపు వస్తున్న బైక్‌ను తప్పించ బోయి రోడ్డుకి పక్కకి వెళ్లడంతో వాహనం తిరగబడి అందులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న రాపూరు 108 సిబ్బంది క్షత గాత్రులను రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాదాపు ఇరవై మందికి గాయాలు కాగా నలుగురికీ తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రాపూరు ఎస్సై వెంకట రాజేష్ తెలిపారు.

# చిన్నారులకు పౌష్టికాహారం అందజేసిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్, ఎన్‌బిటి కాలనీ ఆరో వీధి మద్రాస బైతుల్ ఖురాన్ నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గరీబ్ బచ్చోంకా ఖత్నోంక ప్రోగ్రామ్ (ఒడుగులు) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, 32వ డివిజన్ నాయకులు ముజాఫర్, గౌస్ బాషా, రిజ్వానా, మస్తాన్ భాయ్, విజయకుమార్, 29వ డివిజన్ నాయకులు జాకీర్ హుస్సేన్, జుబేర్, రఫీ, మళ్ళీ 33వ డివిజన్ నాయకులు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ కేంద్రంలో మదర్స్ డే వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ఆదరణకేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు భవానిల ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న పెద్దవాళ్లు అందరూ అనాథలు కారని మా తల్లిదండ్రులతో సమానమని అటువంటి వారిని ఈరోజు సన్మానించడం మా పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నామన్నారు. తల్లి ఎప్పుడూ అనాథ కాదని సమాజంలో ప్రతిఒక్కరూ వృద్ధాప్యంలో తన బిడ్డలు లాగ చూసుకొన్నప్పుడే తల్లి రుణం తీర్చుకున్నట్లని పిల్లలందరిని తల్లి బాధ్యతగా ప్రేమతో ఎలా పెంచుతుందో పిల్లలు పెద్దవారైన తరువాత తల్లిదండ్రుల ను విస్మరించడం బావ్యంకాదన్నారు. ఈ కార్యక్రమంలో భవాని అన్నంగి బలరామయ్య తదితరులు పోల్గొన్నారు.

# జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు సత్కారం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు, జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణకు ఆదివారం కృష్ణపట్నం హైస్కూల్ నందు పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ స్కూలుకు చెందిన 10వ తరగతి ప్రథమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమక్షంలో సన్మాన కార్యక్రమం జరిగింది. పూల మాలలు వేసి సాలువా కప్పి ఆత్మీయంగా సన్మానించారు. అదేవిధంగా జ్ఞాపికలు అందజేశారు. ఈ సన్మానం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపద్యంలో పూర్వ విద్యార్థులు గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. చదువుకున్న ప్రతి ఒక్కరు మంచి మార్గం నడుచుకుంటూ సమాజానికి ఉపయోగపడాలని ఆయన అన్నారు. ప్రధానంగా ఆర్థిక క్రమశిక్షణ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతి పంపు బోరుకు మరమత్తులు నిర్వహించండి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాధరావు పేట పంచాయితీ కొత్తూరు గ్రామంలోని హిందు శ్మశాన వాటికలో చేతి పంపు బోరు గత కొంత కాలంగా మరమత్తులు గురైందని కర్మకాండలు నిర్వహించే వారికి నీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు వాపోయారు. అధికారులు స్పందించి చేతి పంపు బోరు మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

- రూ.2.80కోట్ల వ్యయంతో 33/11సబ్‌స్టేషన్ మంజూరు
- పంచేడులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో బుచ్చి గ్రామీణ ప్రాంత లోఓల్టేజ్ సమస్యలకు పరిష్కారం
- సోలార్ వినియోగంపై దృష్టి సారించండి
- ఒకసారి సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే 20-25 సంవత్సరాల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి అంటే మాట్లల్లో కాదు చేతల్లో చేసి చూపడమే చంద్రబాబు నాయుడు పరిపాలనా విధానమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పంచేడు పంచాయతీలోని మినగల్లు వద్ద 2 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆమె భూమిపూజ చేశారు. మాతృభూమి రక్షణలో వీర మరణం పొందిన మురళి నాయక్ మృతికి సంతాప సూచకంగా 2 ఆమె నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆమె మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. బుచ్చిరెడ్డిపాళెం మండల గ్రామీణ రైతాంగ ప్రయోజనాల కోసం అడిగిన వెంటనే 2 కోట్ల 77 లక్షల వ్యయంతో 33/11 సబ్‌స్టేషన్ మంజూరు చేసిన విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణంతో ఇస్కపాళెం, సాల్మాన్‌పురం, అన్నారెడ్డి పాళెం గ్రామాల పరిధిలో ఓల్టేజితో ట్రాన్స్ ఫార్మర్లు, మోటార్లు కాలిపోయే సమస్య వుండదన్నారు. ఓవర్ లోడ్ కారణంగా లో పవర్ ట్రిప్ సమస్యలు తలెత్తవని పంచేడు ప్రాంతంలో ఇకపై నిరంతర త్రీఫేస్ విద్యుత్ సరఫరా వుంటుందన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గంలో ఇది రెండవ సబ్ స్టేషన్ నిర్మాణమన్నారు. సోలార్ వినియోగం పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రైతులకు సూచించారు. 2 కేడబ్ల్యూ నుంచి 3 కేడబ్ల్యూ సామర్థ్యం గల సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే రూ. 60వేల నుంచి రూ.78వేలు వరకు సబ్సిడీ వస్తుందన్నారు. ఒకసారి సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే 20–25 సంవత్సరాల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా మన అవసరాలకన్నా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే, దాన్ని ప్రభుత్వానికి అమ్ముకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో డీఈ రమేష్ చౌదరి, మినగల్లు సర్పంచ్ పూజిత, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, ఏటూరి శివ రామకృష్ణా రెడ్డి, టంగుటూరి మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సలహాదారు డా. జి.సతీష్ రెడ్డికి

# ఏఎస్‌టీసీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ (ఏఎస్‌టీసీ) ఆధ్వర్యంలో భారతదేశ శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధిలో ఎనలేని సేవలందించిన డా. జి.సతీష్‌రెడ్డికి గౌరవప్రదమైన లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందజేయబడింది. ఆత్మకూరు మండలం మహిమలూరుకు చెందిన ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డికి అ పురస్కారం లభించింది. ఈ అవార్డును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం మే 11వ తేదీన నిర్వహించే జాతీయ సాంకేతిక దినోత్సవం భారతదేశం సాంకేతిక పురోగతిని, శాస్త్రీయ విజయాలను గుర్తు చేస్తుంది. 1998లో పోఖ్రాన్‌లో విజయవంతంగా నిర్వహించిన అణు పరీక్షలను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది దేశ సాంకేతిక ఆత్మనిర్భరతకు, ఉన్నత స్థాయి ఆవిష్కరణలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ రోజు శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాలు దేశ నిర్మాణానికి ఎంత ముఖ్యమైనవో గుర్తు చేస్తుంది. డా. జి.సతీష్ రెడ్డి, మాజీ రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారుడిగా, అలాగే డిఆర్‌డిఓ ఛైర్మన్‌గా, భారతదేశ రక్షణ, అంతరిక్ష సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వంలో అనేక స్వదేశీ క్షిపణి వ్యవస్థల అభివృద్ధి విజయవంతంగా పూర్తయ్యింది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన సేవలను గౌరవించడంలో ఈ లైఫ్‌టైమ్ అవార్డు చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు, ప్రముఖులు హాజరయ్యారు. భవిష్యత్తు తరాల శాస్త్ర విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, దేశ అభివృద్ధికి దోహదపడే సాంకేతికతను ప్రోత్సహించడంలో తమ నిబద్ధతను ఏఎస్‌టీసీ మరోసారి స్పష్టంగా వెల్లడించిందని పలువురు అభిప్రాయపడ్డారు. సతీష రెడ్డి గౌరవ పురస్కారం పొందడంతో ఆత్మకూరుకు చెందిన పలువురు నాయకులు, అధికారులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# కనులపండువగా పెనుశిల బ్రహ్మోత్సవాలు

- సింహవాహనంపై ఊరేగిన శ్రీవారు
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**రాపూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా యోగ నరసింహుడు సింహవాహనంపై వైభవంగా ఊరేగారు. ఆదివారం శ్రీవారి జన్మదినం పురస్కరించుకుని ప్రత్యేక అలంకరణ చేపట్టారు. నృసింహజయంతి వేడుకలను తిలకించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు కోనకు తరలివచ్చారు. ఉదయం 6 గంటలకు స్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వాములకు పూలంగిసేవ నిర్వహించారు. అనంతరం సింహ వాహన సేవ జరిపించారు. ఈ క్రమంలోనే ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో పండితులు చతుష్టానార్చన హెూమం చేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ ఈవో పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బ్రహ్మోత్సవాల కమిటీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, పీర్ల సోమయ్య యాదవ్,ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇస్కాన్‌లో శ్రీ నరసింహ జయంతి వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఇస్కాన్ సిటీ లోని ఇస్కాన్ మందిరంలో శ్రీ నరసింహ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీ జగన్నాధ స్వామి వారు నరసింహ స్వామి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలి వచ్చినారు. సాయంత్రం 6 నుండి 9 గంటల వరకు సంధ్యాహరతి, అభిషేకం, కీర్త నలు, ప్రవచనాలు విందు భోజనాలు జరిగావయి. ఈ వేడుకలకు ఆలయ అధ్యక్షులు సుఖదేవ స్వామి, ఇస్కాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామి వారి హనుమంత సేవ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్ల గొండ్ల గ్రామంలో నీలగిరి పర్వ తంపై వెలసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా మూడవరోజు స్వామివారి హనుమంత సేవా కార్యక్రమం వైభవంగా జరి గింది. పడమట వీధి వారు ఉదయకర్తలుగా స్వామివారి పూజా కార్యక్రమాలపై సమర్పిం చిన పూజా సామాగ్రితో స్వామివారి ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమంలో నిర్వహించారు. తిరుమల వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో వైఖానస ఆగమ శాస్త్ర పద్ధతిలో స్వామివారి పూజా కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా సుగంధ పుష్ప పరిమళ మాలలతో ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా సర్వభూషణాలను కృతుని చేసి పల్లకిపై హనుమంత వాహనాన్ని అలంకరించి ఉంచగా స్వామివారిని వాహనంపై అధిష్టింపజేశారు. స్వామివారు ప్రసన్న వదనంతో కరుణా మయ చూపులతో భక్తులను కటాక్షిస్తూ గ్రామోత్సవాన్ని జరిపించు కున్నారు. భక్తులు నల్లగొండ్ల గ్రామం నుండే కాకుండా పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి కార్యక్రమాలలో పాల్గొని కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. ఆలయ పాలకమండలి చైర్మన్ ఎల్‌సి కొండారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాలక మండల సభ్యులు గ్రామ పెద్దలు ప్రముఖులు భక్తులు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలను నెల్లూరులో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నెల్లూరు టీడీపీ కార్యాలయంతోపాటు హరినాధపురంలోని ఆయన నివాసంలో ఆయనను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు. 53వ డివిజన్ అధ్యక్షుడు జహీర్, కో ఆప్షన్ సభ్యుడు జమీర్, టీడీపీ నాయకులు జంషీర్, న్యాయవాది నన్నేసాహెబ్, సాబీర్ ఖాన్ జకీర్ తదితరులు పాల్గొన్నారు.